# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం /జులై 03 / 2023

https://vijayamdaily.com



# గర్జించిన రాహుల్

## 'బీఆరెస్' బీజేపీకి బీ టీమ్

- బీఆర్ఎస్ అంటే బీజేపీ బంధువుల పార్టీ
- కేసీఆర్ రిమోట్ నరేంద్ర మోదీ చేతుల్లోఉంది
- ఖమ్మం బహిరంగ సభలో గర్జించిన రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ ఇచ్చిన భూములు కేసీఆర్ సొత్తు కాదు..
- కాంగ్రెస్ గ్యారంటీ స్కీమ్ రూ.4వేల పింఛన్
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్ అమలు చేస్తాం
- అదివాసులందరికి పోడు పట్టాలిస్తాం
- విద్వేషాన్ని తొలగించే ప్రయత్నమే జోడో యాత్ర
- తెలంగాణలో పాదయాత్ర చేసిన భట్టికి ధన్యవాదాలు
- పొంగులేటికి స్వాగతం..సుస్వాగతం
- కష్టకాలంలో కాంగ్రెస్ ను వీడకుండా పోరాడుతున్న కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు
- ఖమ్మంలో తెలంగాణ జనగర్జన సభకు హాజరైన అతిథులు




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మంలో జరిగిన తెలంగాణ జనగర్జన సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గర్జించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీపై విమ్మర్శలు చేస్తూనే తెలంగాణ రాష్ట్రంలో కర్నాటక తరహా ఫలితాలు రిపిట్ అవుతాయని స్పష్టం చేశారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీజేపీ, వాళ్ల బీటీమ్ ను ప్రజలు తరిమికొడతారని పేర్కొన్నారు. మండుటెండల్లో తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కు ధన్యవాదాలు తెలిపారు.

వివరాలు 04లో..

విజయం
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు :
08
అక్షర సమరానికి నాంది..
సోమవారం /జులై 03 / 2023
https://vijayamdaily.com





# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం..!

## ధరణికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు



## ఖమ్మం జనగర్జనలో గర్జించిన భట్టి విక్రమార్క

(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)
కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాల్సిందేనన్నారు. భారత్ జోడో యాత్రకు కొనసాగింపే ఈ పీపుల్స్ మార్చ్ యాత్ర అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. పాదయాత్రలో అందరి కష్టాలను తెలుసుకున్నామని ఆయన తెలిపారు. పీపుల్స్ మార్చ్‌ను ఆదిలాబాద్ నుంచి ప్రారంభించామని భట్టి పేర్కొన్నారు. దేశమంతా ఐక్యంగా ఉండాలని కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. పీపుల్స్ మార్చ్ భట్టి యాత్ర కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన యాత్ర అని ఆయన చెప్పుకొచ్చారు. అధికార మదంతో విర్రవీగుతున్న వారికి వ్యతిరేకంగా చేసిన ప్రజలు చేసిన యాత్ర అంటూ భట్టి విక్రమార్క చెప్పారు. ధరణికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని రైతులు తనతో అన్నారని భట్టి తెలిపారు. ఈ యాత్రలో కొండలు, గుట్టలు, బొగ్గు గనులు తిరిగాను.

➤ వివరాలు 02లో..




# ముగిసిన విక్ర'మార్క్'డి పాదయాత్ర..!

- శ్రీశ్రీ సర్కిల్ నుంచి పాదయాత్రగా బహిరంగ సభకు వెళ్లిన భట్టి విక్రమార్క
- చివరి రోజు పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖులు
- బ్యాండ్ మేళాలు, డప్పుల దరువులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు, మహిళా డప్పు కళాకారుల ఆటలు

(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)
సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం నాడు ఖమ్మంలో ముగిసింది. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో నిర్వహించిన జన గర్జన బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 109 రోజులపాటు తెలంగాణలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా, ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా ప్రజల ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం కోసం ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన పాదయాత్ర రథసారధి సిఎల్పీ నేత భట్టి విక్రమార్కను తెలంగాణ గర్జన సభ వేదిక పైన లక్షల మంది కాంగ్రెస్ కుటుంబ సభ్యుల కరతాల ధ్వనుల కేరింతల ఆనందోత్సాహాల మధ్యన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శాలువా కప్పి ఘనంగా సత్కారం చేశారు. ఈ సుదీర్ఘ యాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సీఐపీ నేత భట్టి విక్రమార్కను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అభినందించారు.

# తెలంగాణను కేసీఆర్ కుటుంబం కొల్లగొట్టింది..

➤ వివరాలు 02లో..

## అధికారంలోకి వస్తాం.. ఖమ్మంలోనే విజయోత్సవ సభ నిర్వహిస్తాం

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)
డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిక, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన జనగర్జన సభలో ఆయన ప్రసంగించారు. అధికారంలోకి వచ్చాక ఖమ్మంలోనే విజయోత్సవ సభ నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి పునాది వేసింది ఖమ్మం జిల్లానేనని రేవంత్ తెలిపారు.

# ముగిసిన విక్ర'మార్క్'డి పాదయాత్ర



### మొదటి పేజీ తరువాయి..

కాగా పాదయాత్ర చివరి రోజు ఆదివారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం పట్టణంలోని శ్రీ శ్రీ సర్కిల్ నుంచి ఎస్సార్ గార్డెన్ వెనక నిర్వహించిన జన గర్జన సభకు వరకు బట్టి విక్రమార్క భారీ జన సందోహంతో పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రలో ఆయన సతీమణి మల్లు నందిని సైతం కదం తొక్కడం అందరిని ఆకట్టుకున్నది. శ్రీ శ్రీ సర్కిల్ నుంచి కొనసాగిన పాదయాత్రలో ఏఐసీసీ సెక్రెటరీ శ్రీధర్ బాబు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి, క్యాంపెన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితర కాంగ్రెస్ అగ్ర నేతలు బట్టి పాదయాత్రలో పాల్గొని 109 రోజుల్లో తెలంగాణను విజయవంతంగా చుట్టేసి కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ను ప్రజల్లో పెంచినందుకు అభినందనలు తెలిపారు. మూడు కిలోమీటర్ల పాటు కొనసాగిన పాదయాత్రలో వేలాది మంది కళాకారులు పాల్గొని తమ ఆట పాటలతో పాదయాత్రలో హుషారెత్తించారు. బ్యాండ్ మేళాలు డప్పుల దరువులు కళాకారుల విన్యాసాలు ప్రదర్శనలో ప్రజలను ఆకట్టుకున్నాయి. బ్రాహ్మణులు మారుమధ్యంలో భట్టి దంపతులకు ఆశీర్వచనం చేశారు. దారి పొడవున ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రకు బ్రహ్మరథం పలికారు.

### రాహుల్ చేత సత్కారం

అధిలాబాద్ జిల్లా పిప్రి గ్రామం నుంచి ప్రారంభమైన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర



47 నియోజకవర్గాల్లోని 1360 కిలోమీటర్ల దూరం పాటు 108 రోజులు కొనసాగగా, ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంగా పాదయాత్రను ముగించారు. ఈ మేరకు ఖమ్మంలో ముగింపు సభగా ఎస్ఆర్ గార్డెన్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో తెలంగాణ జన గర్జన సభ ను ఏర్పాటు చేశారు. ఈ సభ సాక్షిగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో పాదయాత్రను ముగించారు. అందుకు గాను రాహుల్ గాంధీ సభా వేదిక పై సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను ఘనంగా సత్కారించారు. పట్టు వీడని విక్రమార్కుడివి అంటూ రాహుల్ గాంధీ ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని, అందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని, అలాగే అభినందనలు కూడా చెబుతున్నాని రాహుల్ గాంధీ చెప్పారు. తిరిగి రాహుల్ గాంధీని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఘనంగా సన్మానం చేశారు. అలాగే సభా వేదిక సాక్షిగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా ఆయన్ను అభినందించారు. రాహుల్ గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి సన్మానించారు. అలాగే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరిన అనంతరం పాదయాత్ర పూర్తి చేసి నేటితో ముగింపు పలుకుతున్న భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. ఎంపీ కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మరో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా భట్టి విక్రమార్కను అభినందించారు. పార్టికి పూర్వ వైభవం తీసుకొచ్చావని, ఈ పాదయాత్ర రేపు జరగబోయే ఎన్నికల్లో గెలుపుకు నాంధిఅవుతుందన్నారు.



# తెలంగాణను కేసీఆర్ కుటుంబం కొల్లగొట్టింది

### మొదటి పేజీ తరువాయి..

కల్వకుంట్ల కుటుంబంలో బందీ అయిన తెలంగాణకు విముక్తి కల్పించేందుకు మళ్లీ ఖమ్మం నుంచి నాంది పలకాలని సూచించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ సభగా భారీగా తరలివచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం కొల్లగొట్టిందని మండిపడ్డారు. తెలంగాణ పొలిమేరల నుంచి కేసీఆర్ కుటుంబాన్ని అండమాన్ వరకు తరమాలని పిలుపునిచ్చారు. ఖమ్మం సభకు బీఆర్ఎస్ ప్రభుత్వం బస్సులు ఇవ్వలేదని విమర్శించారు. అయినా కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వ గోడలను కూలగొట్టుకుంటూ ఖమ్మం సభకు తరలివచ్చారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో సీనియర్ లీడర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన చేరిక ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లలో విజయం సాధించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే 109 రోజుల పాటు భట్టి విక్రమార్క పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు.భట్టి మార్చ్ యాత్రలో దృష్టి కొచ్చిన అంశాలు మేనిఫెస్టో గా ఉంటాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని..ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుందన్నారు. వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ ప్రకటించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సరూర్ నగర్ సభలో యూత్ డిక్లరేషన్ వివరించామన్నారు. ఖమ్మం జనగర్జన సభలో వృద్ధులకు రూ. 4వేల పింఛన్ ఇవ్వబోతున్నట్లు రాహుల్ గాంధీ ప్రకటించారని చెప్పారు. అధికారంలోకి వస్తే సంక్షేమం, అభివృద్ధి అనే రెండు పాదాలపై రాష్ట్రాన్ని నడిపిస్తామన్నారు రేవంత్ రెడ్డి.

## ఇవాళ తెలంగాణ రాష్టానికి ఒక సుదినం

ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ఒక సుదినమని, తెలంగాణకు పట్టిన చీడ, పీడను వదిలించేందుకు రాహుల్ గాంధీ ఇక్కడికి వచ్చారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. 1200 మంది త్యాగాలను గుర్తించి తల్లి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందని, కాలనాగులా, అనకొండలా కల్వకుంట్ల కుటుంబం తెలంగాణాను కొల్లగొట్టిందన్నారు. తెలంగాణ జన గర్జన సభను విఫలం చేసేందుకు బీఆరెస్ ప్రయత్నించిందన్నారు. బీఆరెస్ అడ్డుగోడలను దాటుకుని సభకు వచ్చి విజయవంతం చేశారని తెలిపారు. మీ అందరి తరపున రాహుల్ గాంధీ కి మాట ఇస్తున్నామని, రాబోయే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. పేదలకు 4000 పెన్షన్ ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందని,అది ఎంతో శు భపరిణామన్నారు. రాబోయే రోజుల్లో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. ఖమ్మంలో 10 సీట్లు గెలిపించండి రాష్ట్రంలో 80 సీట్లు గెలిపించే బాధ్యత మాది అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం



### మొదటి పేజీ తరువాయి..

మన రాష్ట్రం వస్తే భూములు వస్తాయనుకున్నారు. కానీ పోడు భూములను లాక్కోడానికి ప్రయత్నాలు చేశారన్నారు. పాదయాత్రలో తనను అడుగడుగునా ప్రోత్సహించారని అన్నారు. ధరణిని రైతులు వ్యతిరేకిస్తున్నారని..ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు గళం వినిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపింటారు. కేసీఆర్ చేతల ప్రభుత్వం కాదని.. మాటల ప్రభుత్వమని మండిపడ్డారు. ధరణి అనే మహమ్మారిని తీసుకొచ్చారని.. ధరణికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు చెప్పారని ఈ సందర్భంగా భట్టి చెప్పుకొచ్చారు. ధరణికి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారన్నారు. మన రాష్ట్రం వస్తే భూములు వస్తాయని అనుకున్నారని.. కానీ పోడు రైతులను భూముల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరిగాయన్నారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. పీపుల్ మార్చ్‌లో పాదయాత్రలో తనను ప్రజలు అడుగుడుగునా ప్రోత్సహించారని భట్టి తెలిపారు. మాకు ఇల్లు ఇవ్వండి, మీ వెంట నడుస్తామని ప్రజలు అన్నారని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు చదివిన వారు, జాతీయ క్రీడాకారులు చిన్న చిన్న పనులు చేయడం ఈ పాదయాత్రలో కనిపించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితిని మారుస్తామని హామీ ఇచ్చారు. యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన 24లక్షల ఎకరాల భూములను ఏ ఒక్క ఎకరాను లాక్కున్న చూస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హృదయపూర్వకంగా సీఎల్పీ పక్షాన ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.

# ఖమ్మంలో జనసంద్రం

- తెలంగాణ జనగర్జన సభకు తరలివచ్చిన లక్షలాది మంది
- అడుగడుగున అడ్డంకులు.. అయిన కిక్కిరిసిన సభాస్థలం
- ముగిసిన భట్టి విక్రమార్క పాదయాత్ర.. పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఫుల్ జోష్‌లో కాంగ్రెస్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన తెలంగాణ జనగర్జన సభ జనసంద్రమైంది.. లక్షలాధి మంది జనం తరలిరావడంతో సభా ప్రాంగణం జనసందోహమైంది.. ప్రభుత్వం, పోలీసులు అడ్డుకుంటున్నారనే ప్రచారం జరిగిన, ఆర్టీసీ బస్సులను, ప్రైవేట్ బస్సులను, లారీలు, డీసీఎంలను ఇవ్వకపోయిన, ఆటో డ్రైవర్లను బెదిరింపులకు గురిచేసినట్లు ప్రచారం జరిగిన, గ్రామీణ స్థాయిలో ప్రజలు మీటింగ్ కు వెళ్తే ప్రభుత్వ పథకాలను కట్ చేస్తామని బెదిరింపులకు దిగినప్పటికి, ఇతర జిల్లాల నుంచి వచ్చే వాహనాలను సీజ్ చేస్తున్నారంటూ వచ్చిన ప్రచారానికి కొంత మంది వెనకడుగు వేసినప్పటికి ఖమ్మంలో జరిగిన తెలంగాణ జన గర్జన సభకు వచ్చే జనంను ఎవరు అడ్డుకోలేకపోయారు. కార్యకర్తలు, నాయకులు మోటర్ సైకిళ్ల ద్వారా, నడుచుకుంటూ, ఆటోల ద్వారా ఖమ్మంలో జరిగే సభకు హాజరైయ్యారు. లక్షలాధి మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ఖమ్మంలోని బహిరంగ సభకు తరలివచ్చారు. దీంతో తెలంగాణ జనగర్జన సభ సూపర్ సక్సెస్ అయ్యింది. సభా ప్రాంగణమంతా జనంతో



నిండిపోయింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసేందుకు జనం ఎగబడ్డారు. సభా వేదిక నుంచి హెలికాప్టర్ ప్రాంగణం వద్దకు చేరుకుని రాహుల్ గాంధీకి స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ కారులోకి రాగానే జనం బారికేట్స్ ను కూడా నేట్టేసి రాహుల్ గాంధీ కారును చుట్టుముట్టారు. అక్కడ ఉన్న కాంగ్రెస్ సైనికులతో రాహుల్ గాంధీ కాన్వాయ్ ముందుకు కదిలింది. ప్రజల అభిమానాన్ని చూసిన రాహుల్ గాంధీ కార్ పైకి నిలబడి ప్రజలకు, కార్యకర్తలకు అభివాదం చేశారు. జెండా పట్టుకుని ఊపుతూ అభిమానులకు సంతోషాన్ని పంచారు. అయిన అభివాదం చేస్తుంటే కార్యకర్తలు గంతులేశారు.

## ఖమ్మంలో రాహుల్ సభ గ్రాండ్ సక్సెస్

ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సభకు సుమారు 3లక్షల మందికిపైగా ప్రజలు హాజరైయ్యారు.అధికార పార్టీ ఒత్తిడి మేరకు వాహనాలను సీజ్ చేసినా సభ ప్రాంగణంలో 2 లక్షల మంధి ఉండగా రోడ్ల పై లక్ష మంది ట్రాపిక్ లో చిక్కుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరింత ఊపు వచ్చింది.ఖమ్మంలో పదికి పది స్థానాలు ఖచ్చితంగా సాదిస్తామనే దీమా సభతో పెరిగింది.

## సభ నిర్వాహణలో భద్రత కరువు

జాతీయ నాయకుడు ఖమ్మంలో బహిరంగ సభకు రాకతో సరైన పోలీస్ ప్రోటెక్షన్ లేదు. హెలిప్యాడ్ నుండి సభ వరకు రాహుల్ క్వాన్వాయ్‌కి అడుగడునా అభిమానులు అడ్డుపడ్డారు. కొద్ది మంది పోలీసులు నియంత్రించలేకపోయారు. వీఐపి మీడీయా గ్యాలరీలు కార్యకర్తలతో నిండిపోయింది. రాష్ట్ర జాతీయ మీడీయా కవరేజీకి తీవ్ర ఇబ్బందులు కలిగాయి.అభిమానులు భారీకేడ్లు తోలగించి వేదిక వద్దకు తోసుకవచ్చారు.తోక్కీసలాట జరిగింది.జాతీయ పార్టీ నాయకుడు జడ్ సెక్యూరిటీ ఉండాల్సిన రాహుల్ గాంధీకి సభ సరైన సెక్యూరిటి కల్పించటంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.సభ నిర్వాహకులు బౌన్సర్స్ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు లేకపోవటంతో వీఐపిలకు మీడీయా కు సభ వేదికకు కాస్తా ఇబ్బందులు తలెత్తాయి.

## సభలో మాట్లాడిన ఆ ఆరుగురు

తెలంగాణ జనగర్జన సభకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ముఖ్యనాయకులు హాజరైయ్యారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీలు మాణిక్యరావు ఠాక్రే, రోహిత్ చౌదరి, వర్కింగ్ ప్రెసిండెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కి, ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి, జానారెడ్డి, ప్రజాగాయకుడు గద్దర్ తదితరులు హాజరైయ్యారు. అయినప్పటికి ఆ సభ వేదికపై ఆ ఆరుగురు మాత్రమే మాట్లాడారు. మొదటిగా అనుబంధ సంఘాల నాయకులు శివసేనారెడ్డి, ప్రీతమ్, ఓబీసీ అధ్యక్షుడు, మైనార్టీ అధ్యక్షుడితో పాటు మహిళ అధ్యక్షురాలు మాట్లాడగా, ముఖ్యులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొమట్ రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. వేదికపై మాజీ కేంద్రమంత్రులు రేణుక చౌదరి, బలరాం నాయక్, జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క లాంటి వారు ఉన్నప్పటికి సమయం సరిపోనందున వారు మాట్లాడలేకపోయారు.

## రాహుల్‌కు ముద్దుపెట్టిన గద్దర్

రాహుల్ గాంధీ వేదికపైకి రాగానే అందర్ని అప్యాయంగా పలకరించుకుంటూ వచ్చారు. ప్రజా గాయకుడు, యుద్దనౌక గద్దర్ వద్దకు రాగానే రాహుల్ గాంధీ ఆయన పట్ల ఎనలేని ప్రేమను చూపి ంచారు. గద్దర్ ను వాటేసుకున్నాడు. అప్యాయంగా అలింగనం చేసు కున్నాడు. ఈ సందర్భంగా గద్దర్ రాహుల్ గాంధీకి ముద్దుపెట్టిన గద్దర్ చల్లగా ఉండాలంటూ ఆశీర్వదించాడు. అలాగే ములుగు ఎమ్మెల్యే సీతక్కను కూడా అప్యాయంగా పలకరించాడు. ఆమెను సోదరి భావంతో అలింగనం చేసుకున్నాడు. పోటోగ్రాఫర్ ను పిలిచి సిస్టర్ పోటో దేకో అని అన్నారు. అంతటి చాలా సింపుల్ మ్యాన్‌గా ఖమ్మంలో రాహుల్ గాంధీ వ్యవహ రించడంపై ప్రజల్లో మరింత అభిమానం పెరిగిందనే అనుకోవాలి.

# కాంగ్రెస్ సభ ఫెయిలూర్ అవుతుందనే బీఆర్ఎస్‌పై ఆరోపణలు

**రాహుల్ గాంధీ సభ జనం లేక వెలవెలపోయింది**

**అభివద్ధి ప్రధాతపై విమ్మర్శలు చేస్తే ఊరుకో**

**విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ తాతామధుసూదన్**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ సభకు జనాలు రాకపోవడంతో ఆ ఫ్రస్టేషన్ అంతా బీఆర్ఎస్ పార్టీపై చూపిస్తున్నారు. బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం జరుగుతుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆరోపించారు. ఆదివారం బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ జనాలు రాక అట్టర్ ఫ్లాప్ అవుతుందని ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీపై, పార్టీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఉద్దేశించి వారు కామెంట్స్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఖమ్మంలో బహిరంగ సభ జనాలు రాక వెలబోయిందని విమ్మర్శించారు. ఈ సభలో బీఆర్ఎస్ బహిష్కృత నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో



చేరనున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే వచ్చే నష్టమంటూ బిఆర్ఎస్ పార్టీకి లేదని, పొంగులేటి కాంగ్రెస్ పార్టీ నాయకుల కంటే కూడా అత్యంత బాధ్యత రహితంగా మాట్లాడారని అన్నారు. ఖమ్మం లో బీఆర్ఎస్ సభ కంటే పెద్ద సభ పెడతా అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే పెద్ద నాయకుడిని అవుతాను అనే బ్రహ్మలో శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు. ఆయన పాదయాత్రను మేమేమీ అడ్డుకోలేదు. కుట్రలు చేసే వాళ్ళమే అయితే భట్టి విక్రమార్క విజయవంతంగా పాదయాత్ర చేసేవాడేనా..?అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక బహిరంగ సభలు జరిగాయని, వాటిని మేము అడ్డుకోలేదని, తప్పుడు ఆరోపణ చేసే ముందు విజ్ఞతతో ఆలోచించాలని అన్నారు. ఇటీవలే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన బహిరంగ సభలలో జాతీయ పార్టీల నాయకులు వచ్చి ఆ బహిరంగ సభలో పాల్గొన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పెట్టుకోడానికి ఎంత హక్కు ఉందో ఇతర పార్టీల సభలు పెట్టుకోడానికి అంతే హక్కు ఉందనీ, శ్రీనివాస్ రెడ్డి అత్యంత సన్నిహితుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలపై చేస్తున్న విధంగా అరాచకాలు తెలంగాణ రాష్ట్రంలో జరగడంలేదన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అహంకారానికి ఆయన ధన బలాన్ని ప్రజలు తిరస్కరించారని, అందుకే జనాలు బహిరంగ సభను తేలికగా తీసి పడేశారని ఆరోపించారు. సరూర్ నగర్లో ప్రియాంక గాంధీ సభ పెడితే మేము అడ్డుకున్నామా..? ముఖ్యమంత్రి పై బిఆర్ఎస్ పార్టీ నేతలపై అవాకుల చావాకుల పేలుతున్న కాంగ్రెస్ నాయకులు ఆత్మ పరిశ్రమలు చేసుకోవాలని సూచించారు. 6 నెలలుగా ఆయన అన్ని పార్టీల చుట్టూ తిరిగాడు.. జనం మీటింగ్ కి రాకపోతే ఆ నెపం మా మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సిగ్గుచేటు కాదా..? అని విమ్మర్శించారు. చెక్ పోస్ట్ లు పెట్టారు అంటున్నారు అవన్నీ అసత్య ఆరోపణలే అని కొట్టిపడేశారు. మేము సభ పెట్టినప్పుడు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అక్కడ నుండి నడుచుకుంటా వెళ్ళామని అన్నారు. అసత్య ప్రచారాలకు నిలువెత్తు రూపం శ్రీనివాస్ రెడ్డి 40 ఎకరాల్లో సభ పెట్టీ అందులో ప్రజలు కూర్చునే ప్రాంగణం కేవలం 30 ఎకరాలు మాత్రమే, 30 ఎకరాల్లో 5 లక్షల మంది ప్రజలు కూర్చోవడం సాధ్యం అవుతుందా..? అని ప్రశ్నించారు. 9 ఏళ్ల తర్వాత ఖమ్మంలో ఏర్పాటు చేసిన చంద్రబాబు నాయుడు సభను మేమేమీ అడ్డుకోలేదు. జనాలు స్వచ్ఛందంగా వెళ్లాలి అనుకుంటే ఏ అడ్డంకులనైనా అడగమించిపోతారని అన్నారు. నిన్న రాత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట్రుక కూడా పీక్కోలేరు అని మాట్లాడుతున్నాడు. ఒక నాయకుడి లాగా మాట్లాడండి విధి గూండాలా మాట్లాడుతున్నారని అన్నారు. పోస్టర్లు వేసినప్పుడు అది కేవలం పొంగులేటి అనుచరులకే ఎందుకు కనిపిస్తాయి. పొంగులేటి ఏదో హైలెట్ అవ్వడానికి ఎందుకో ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు

# గర్జించిన రాహుల్

(మొదటిపేజీ తరువాయి..)

అలాగే కొత్తగా పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూనే స్వాగతం పలికారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ జన గర్జన సభ జరిగింది. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర వ్యవరాల ఇన్ చార్జ్ మాణిక్యారావు ఠాక్రే హాజరైయ్యారు.ఢిల్లీ నుంచి విజవాడ గన్నవరం వరకు విమానంలో వచ్చిన రాహుల్ గాంధీ, గన్నవరం నుంచి ఖమ్మంకు ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చారు. ఖమ్మంకు వచ్చిన రాహుల్ గాంధీకి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కొమట్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వాగతం పలికారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో వస్తున్న సందర్భంగా వేదిక వద్దకు రాగానే రాహుల్ గాంధీని ఘనంగా సత్కారం చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..భట్టి



పాదయాత్ర చేసినందుకు అభినందిస్తున్నామ న్నారు. భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ దేశాన్ని కలపడం, ఇతరుల ఐడియాలజీ దేశాన్ని విభజించడమన్నారు. దేశమంతా భారత్ జోడో యాత్రను సమర్థించిందని. జోడో యాత్రతో విద్వేషాన్ని తొలగించే ప్రయత్నం చేశామని రాహుల్ స్పష్టం చేశారు. ప్రజల మనసులో కాంగ్రెస్ పార్టీ ఉందని.. అందుకే మీరు కాంగ్రెస్ ఆలోచనలు సమర్థించారన్నారు. భట్టి తెలంగాణలో వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి బలహీనులకు అండగా నిలిచారన్నారు. తెలంగాణకు వచ్చినప్పుడు నా యాత్రకు మీరందరు శక్తినిచ్చారన్నారు. తెలంగాణ ఒక స్వప్నంగా ఉండేదని.. దానిని కాంగ్రెస్ నెరవేర్చిందన్నారు. తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం ధ్వంసం చేసిందని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తొమ్మిదేళ్ల బీఆరెస్ పాలనలో తెలంగాణ ప్రజల కలలు కల్లలుగా మారాయన్నారు. కేసీఆర్ తనకు తాను ఒక రాజుగా.. తెలంగాణను తన జాగీరుగా భావిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ పేదలకు ఇచ్చిన భూములను కేసీఆర్ లాక్కున్నారని, దీనిపై జోడో యాత్రలో ప్రజలు నా దృష్టికి తెచ్చారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన భూములు కేసీఆర్ సొత్తు కాదని ఆరోపించారు. ధరణితో వేల ఎకరాల భూములు దోచుకున్నారని, రైతులు, ఆదివాసీలు, యువకులు, దళితులు.. ఇలా అన్ని వర్గాలను కేసీఆర్ దోచుకున్నారని ఆరోపించారు. ఆ భూములు పేదల హక్కు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వాటిని పేదలకే పంపిణి చేస్తామని హామినిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూములన్నింటికీ పట్టాలు అందిస్తామని హామినిచ్చారు

**వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్**

ఖమ్మం సభలో ఎన్నికల హామీలను రాహుల్ గాంధీ ప్రకటించారు. కాంగ్రెస్ వస్తే రూ.4వేల వృద్ధులు, వితంతువులకు పెన్షన్ ఇస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. చేయూత పథకం ద్వారా అందిస్తామన్నారు. తెలంగాణలో కర్ణాటక ఫలితాలే వస్తాయని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో అవినీతి ప్రభుత్వాన్ని పారదోలామన్నారు. తెలంగాణలో బీజేపీ ఖతమైందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బీజేపీ బీ టీమ్ మధ్యే పోటీ నెలకొంటుందని, తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక తరహాలో బీజేపీ బీ టీమ్‌ను ఓడిస్తామన్నారు. విపక్ష పార్టీల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీని పిలవాలని కొన్ని పార్టీలు కోరాయని,కానీ బీఆర్ఎస్ వస్తే కాంగ్రెస్ హాజరు కాదని స్పష్టంగా చెప్పామన్నారు. బీఆర్ఎస్‌తో కూర్చోమని తేల్చి చెప్పామన్నారు. బీజేపీ బీ టీమ్‌తో కాంగ్రెస్‌కు ఒప్పందం లేదన్నారు. కాంగ్రెస్‌ను వదిలివెళ్లిన వారికి తలుపులు తెరిచే ఉన్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మా ఐడియాలజీ నచ్చిన వారు కాంగ్రెస్‌లోకి రావచ్చొన్నారు. కేసీఆర్ అవినీతికి మోడీ అండదండలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. బీజేపీ పని సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టడమేనని ఆయన విమర్శలు గుప్పించారు..నరేంద్ర మోడీ ఏ నిర్ణయం తీసుకున్నా కేసీఆర్ సమర్థిస్తున్నాడు ఎందుకు కేసీఆర్ రిమోట్ కంట్రోల్ మోడీ చేతుల్లో ఉంది కాబట్టి. భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణకు వచ్చినందుకు సంతోషంగా ఉంది. కాంగ్రెస్ ఐడియాలజీ దేశాన్ని కలపడం, ఇతరుల ఐడియాలజీ దేశాన్ని విభజించడం. దేశమంతా జోడో యాత్రను సమర్థించింది. జోడో యాత్రతో విద్వేషాన్ని తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజల మనసులో కాంగ్రెస్ పార్టీ ఉంది. కష్టకాలంలో కాంగ్రెస్ ను వీడకుండా పోరాడుతున్న కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.



## ఏన్కూరు నుంచి జనగర్జనకు..

**ఏన్కూరు. జూలై 2 (విజయం న్యూస్)**

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చెరునున్న ఖమ్మం జన గర్జన భారీ బహిరంగ సభకు ఆదివారం ఏన్కూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. ఆటోలు,ద్విచక్ర వాహనాలు, ట్రాలీ ఆటోల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి బయలుదేరి వెళ్లారు. సభకు వెళ్లడానికి ఆటంకాలు సృష్టించిన కార్యకర్తలు నినాదాలు చేస్తూ, ఉత్సాహంగా వెళ్లారు.

# ఇంటింటికి బిజెపి గడపగడపకు బీపీ నాయక్

**వర్షంలోనే కొనసాగిన బిజెపి పల్లెనిద్ర**
**వైరాతోనే బోణీ చేస్తాం నెల్లూరి**

తల్లాడ జులై 02 (విజయం న్యూస్)

రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావులతో కలిసి మేరా బూత్ సబ్ సే మజ్ బూత్ సమ్మేళనాలలో భాగంగా మండలంలోని రామనర్సయ్య నగర్‌లో శనివారం ఆదివారం నాడు రెండు రోజులు పల్లె నిద్రను నిర్వహించారు. మొదటగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. గ్రామ ప్రముఖ్ అయిన వెంకన్న గారితో సమాలోచనలు జరిపారు. అనంతరం ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపడుతూ గడపగడపకు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి బిజెపి నమూనా ప్రతిని అందజేశారు. గ్రామంలో ని నిరుపేదలైన 25 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువుల పంపిణీలతో వారిని ఆదుకునే ప్రయత్నం చేశారు. ప్రతి ఇంటి నుండి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పోలింగ్ బూత్‌లో ఏర్పాటుచేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో నెల్లూరి కోటేశ్వరరావు, బీపీ నాయక్ లు మాట్లాడుతూ బిజెపి సంక్షేమ పథకాలను, మోడీ 9 ఏళ్ల సుపరిపాలన సేవా కార్యక్రమాలను వివరిస్తూ, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మంచి వాతావరణము ఉందని అధికారంలోకి కచ్చితంగా వస్తామని, నమ్మి ఓటేసిన వారికి మోసం చేయకుండా ఐదు సంవత్సరాలు వారి కోసం కష్టించి పని చేస్తామని, భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు.



స్థానికంగా త్రాగునీరు సమస్య, పోడు భూముల సమస్య, మధ్యలోనే విద్యను వదిలేస్తున్న అనేకమంది బాలబా లికలను గురించి తెలుసుకున్నారు. నిరుద్యోగులతో సమావేశాలు ఏర్పాటు చేశారు వారిలో ఉన్న ఆగ్రహ వేషాలను తెలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి ఏటా జాబ్ క్యాలెం డర్లు నోటిఫికేషన్లు యథావిధిగా విడుదల చేస్తూ పేపర్ లీకేజీకి తావు లేకుండా నిష్పక్షపాతంగా పరీక్షలు నిర్వ హించి ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని నిర్ధారించారు. రైతులకు పంట సహాయం సబ్సిడీతోపాటు మద్దతు ధర ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. ఏకకాలంలోనే రైతు రుణమాఫీ చేస్తామని, రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచుతా మని, వర్షాల కు పంట నష్టం జరగకుండా ఊరూరా పంట నిల్వల కేంద్ర సామర్థ్యాలను పెంచుతామని అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానంతో పాటు పారిశ్రామి కంగా ఎదగడానికి పథకాలను అమలు చేస్తామని అన్నారు. కెసిఆ ర్ ప్రభుత్వం అంతా రౌడీయిజం, దౌర్జన్యం, కబ్జాలు అవినీ తితో నిండిపోయిందని. ప్రజలు ఈ పార్టీకి బుద్ధి చెప్పదా నికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో అమ్ముడు పోవడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు లేబులి ంగ్ ప్రక్రియ ఇప్పుడు నడుస్తుందని, ఏ నాయకుడికి ఎంత రేటు అనే విషయాన్ని కేసీఆర్ నిర్ధారిస్తున్నారని, కాంగ్రెస్కు ఓటేస్తే అది కెసిఆర్ కి వేసినట్టేనని, నిలకడ లేని, అమ్ము డుపోయే కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విస్తారక్ ధరా వత్ సంతోష్, అల్పకాలిక్ విస్తారక్ గాది రాంబాబు, బిజెపి మండల నాయకులు కుమార్, వైరా టౌన్ ప్రధాన కార్యద ర్శి పాపగంటి నరేష్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొమ్ము విజయ్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు రామ్ నర్సానగర్ యూత్ సభ్యులు, రైతులు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.